మన డబ్బులు %-% మన లెక్కలు మొబైల్ బుక్ కీపింగ్ 2.0 పై అవగాహన కార్యక్రమం

యాడికి, నవంబర్ 6 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం నందు గురువారం మన డబ్బులు %-% మన లెక్కలు మొబైల్ బుక్ కీపింగ్ 2.0 పై విఓఏలకి మరియు మహిళలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 10 మహిళా సంఘాల నుండి ఒక్కొక్క ప్రతినిధి, మహిళా సమాఖ్య ఓబీలు, అనిమేటర్లు, మండల సమాఖ్య అసిస్టెంట్ , సీసీలు, అలాగే ఏపీఎం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొబైల్ బుక్ కీపింగ్ 2.0 యాప్ ద్వారా మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం, పారదర్శకత పెంచడం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. శిక్షణలో పాల్గొన్న మహిళలు ఈ డిజిటల్ పద్ధతుల ద్వారా తమ సంఘాల లెక్కల నిర్వహణ మరింత సులభం అవుతుందని అభిప్రాయపడ్డారు

ఘనంగా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గన్నే రమేష్ జన్మదిన వేడుకలు

యాడికి, నవంబర్ 6 (అనంత ప్రభ)

యాడికి టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గన్నే రమేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. గన్నే రమేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని టిడిపి నాయకులు ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బిసి సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, దాసరి తిరుమలేష్, ఉపేంద్ర, గన్నే శివ, రమణ, మధు, బడు,గురు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు

సబ్%-%జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విజన్ విద్యార్థి ఎంపిక

యాడికి, నవంబర్ 6 (అనంత ప్రభ)

కొనకొండ్లలో నిర్వహించిన సబ్%-%జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో యాడికి మండల కేంద్రములోని విజన్ హైస్కూల్ కు చెందిన విద్యార్థి ఎల్లపు చరణ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు, అతని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించిన కబడ్డీ ఎంపిక కమిటీ, చరణ్‌ను అనంతపురం జిల్లా జట్టు తరఫున రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేసిందని పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. చరణ్ విజయానికి మార్గదర్శకుడిగా ఉన్న శిక్షకుడు ప్రసాద్ శ్రమను, విజన్ ఉపాధ్యాయ బృందం ప్రశంసించింది. ఈ సందర్భంగా విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయులు చరణ్‌ను అభినందించి, రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు చరణ్ విజయాన్ని ప్రశంసించారు.

యాడికి మండలంలో ఉల్లాస్ - అక్షరాంధ్ర శిక్షణ కార్యక్రమం

యాడికి, నవంబర్ 6 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య ఆధ్వర్యంలో ఉల్లాస్%-%అక్షరాంధ్ర కార్యక్రమముపై విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర రాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గుర్తించిన నిరక్షరాశులకు వాలంటీర్లు బోధన చేసి వారిని ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత అంశాలలో పరిజ్ఞానం కలిగించి సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. వయోజన విద్య శాఖ సూపరైవ్వైజర్ ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాలంటీర్లు తమ గ్రామాల్లో గుర్తించిన అభ్యాసకులను అక్షరాసులుగా చేయడానికి స్వచ్ఛంద సేవతో ముందుకు రావాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ 2 ధనలక్ష్మి, ఏపిఎం చంద్రశేఖర్, ఏపీవో మద్దిలేటి, సీసీలు, ఎం ఎస్ ఏ, వి వో ఏ లు, వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోటంక లో అస్తవ్యస్తంగా తయారైన మట్టి రోడ్డు

- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ అధికారులు
- ఊరు మధ్యలోనే గుంతల మయమైన ప్రధాన రహదారి

గార్లదిన్నె, నవంబర్ 6 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామంలో ఊరు మధ్యలో ఉన్నటువంటి ప్రధాన రహదారి వాహనాల రద్దీతో గుంతల పడి రోడ్డంతా బురదతో అస్తవ్యస్తంగా తయారై వాహనాల రద్దీతో వచ్చి పోయే ప్రయాణికులకు బురద నీరు చిట్లడంతో ఇబ్బందికరంగా మారిందిని ఇదిలా ఉండగా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర అంటూ ప్రజాధనాన్ని ఖర్చు చేసి పలు సమావేశాల్లో మీటింగుల్లో ఊదరగొడుతున్న పంచాయతీ అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు దాంతో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆశయాలు నీరుగారి పోతున్నాయి. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల ఆదేశాలను బేకాతరు చేస్తుండడంతో ప్రధాన వీధి అపరిశుభ్ర మారి డ్రైనేజ్ వ్యవస్థను తలపిస్తోందని స్థానిక గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. అయితే రోడ్డు ఇంత అధ్వానంగా తయారైందంటే గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ పూర్తిగా కరవైనట్లు స్పష్టంగా అర్థమవుతోందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా న్యాయ సేవాధికార న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన జిల్లా జడ్జి ఎన్. రాజశేఖర్

అనంత, నవంబర్ 6 (అనంత ప్రభ)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశాలతో గురువారం 06-11-2025 వ తేదిన అనంతపురము లో మారుతీ నగర్ లో వున్నా సురక్ష వృద్ధ ఆశ్రమం నందు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడమ జరిగింది. వయోవృద్ధుల హక్కులకు సంబంధించిన చట్టాలు, నియమాలు, మరియు వారి సంక్షేమం కోసం ఉన్న అధికారిక ప్రకటనల గురించి అవగాహన మరియు 60 ఏళ్లు పైబడిన పౌరుల కోసం ఉన్న చట్టబద్ధమైన హక్కులను, నిర్వహణ, సంక్షేమం, ఆస్తుల రక్షణ, మరియు వేధింపుల నుండి రక్షణ గురుంచి, జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ సేవలు, మరియు 15100 హెల్ప్ లైన్ గురుంచి జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమానికి డిఫెన్సు లీగల్ ఎయిడ్ కౌన్సెల్ సిస్టం న్యాయవాదులు మహేష్ ,అనుష మరియు సురక్ష వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు రామకృష్ణ పాల్గొన్నారు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కార్తీక మాస కోటి దీపోత్సవం

- దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు కోటి దీపోత్సవం ఏర్పాట్లు
- కార్తీక మాస దీపోత్సవ నిర్వహణపై మండల అభివృద్ధి అధికారులతో
- ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి

ఆత్మకూరు, నవంబర్ 6 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కార్తీక మాస కోటి దీపోత్సవానికి దేవాదాయ కమీషనర్ , దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఆదేశముల మేరకు 07-11-2025 వ తేదీన శుక్రవారం ఉదయం 10 గంటలకు 09-11-2025 వ తేదీన కార్తీక మాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని కార్తీక కోటి దీపోత్సవం సందర్భంగా దేవస్థానం అవరణములో మండల అభివృద్ధి అధికారి సమక్షంలో , ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది మరియు భక్తుల తో కలిసి సమీక్ష సమావేశము నిర్వహించబడును .కావున మండల స్థాయి అధికారులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , భక్తులు , ఆలయ అర్చక కార్యాలయ సిబ్బంది అందరూ తప్పకుండా హాజరు కావాలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి బాబు తెలియజేశారు.

నారాయణ అంతర్గత ఆటల పోటీలు. ఏ. జి. యమ్. రమేష్

ఆదోని, నవంబర్ 6 (అనంత ప్రభ)

ఆదోని నారాయణ పాఠశాలలో జరిగినఆటా పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాపాలుగోన్నాఏ. జి. యమ్. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని మరియు సాంఘిక పరమైన అవగాహన అలవార్చుకుంటారని ఇక్కడ గెలుపొందిన జట్టు జిల్లా స్థాయి లో పాల్గొనడం జరుగుతుంది అని తెలిపారు ఈ సభకు ప్రధాన ఉపాధ్యాయురాలు ఐనటువంటి శ్రీ లక్ష్మీ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ గెలుపు ఓటమి సర్వ సాధారనం ఓటమి గెలుపుకు తొలిమెట్టు అని ప్రతి తల్లిదండ్రులువారి పిల్లల్లను చదువుతోపాటు క్రీడా నైపుణ్యం కూడా జీవితంలో ఒక భాగం అని ప్రతిభా గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందాజేయడం ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా విద్యార్థుల తల్లీ దండ్రులను మరియు హై స్కూల్ జోనల్ కో-ఆర్డినేటర్హరిరెడ్డి నారయణ పాఠశాలలో చదువులు ఒక్కటే కాదు విద్యార్థులకు మానసికఊళ్ళసానికి దోహధపడే ఆటలను నేర్పడం లోప్రముఖ పాత్ర. నారాయణస్కూల్ యాజమాన్యం ప్రథమం స్థానం లొ వుంది అంటూ పత్రిక ముంకంగా తెలిపారు

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన గుంతకల్లు టూటౌన్ పోలీసులు

అనంతపురం, నవంబర్ 6 (అనంత ప్రభ)

గుంతకల్లు మస్తాన్ వలీ దర్గా ముఖద్వారం దగ్గర ఈరోజు ఓ బాలుడు ఏడుస్తూ తిరగాడుతున్నాడు. తన పేరు జగదీష్ ప్రసాద్ అని మాత్రమే చెబుతున్నాడు. మిగితా వివరాలు చెప్పే తెలివితేటలు ఆ చిన్నారిలో లేవు. ఈవిషయం గుంతకల్లు టూటౌన్ సి ఐ మస్తాన్ దృష్టికి వెళ్లింది. వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి సదరు బాలుడిని పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు. పోలీసులు వివరాలు అడిగినా పేరు మాత్రమే చెప్పగలిగాడు. ఆ బాలుడి తల్లిదండ్రుల ఆచూకీ కోసం రెండు ప్రత్యేక బృందాలను సి.ఐ రంగంలోకి దింపి పట్టణంలో ఆరా మొదలెట్టారు. పట్టణానికి చెందిన పలు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. గంటలోపు ఆ పిల్లాడి తల్లిదండ్రుల ఆచూకీ కనుక్కొన్నారు. పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్ సమీపంలో నివాసముంటున్న రోశయ్య, రేణుక ల కుమారుడే జగదీష్ ప్రసాద్ అని గుర్తించి వారికి అప్పగించారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన యువనేత ప్రణయ్ రెడ్డి

విజయవాడ, నవంబర్ 6 (అనంత ప్రభ)

విజయవాడ తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన గురువారం రోజు జరిగిన రాష్ట్ర విద్యార్థి విభాగం స్థాయి సమావేశానికి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి తనయుడు వైసిపి రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి హాజరై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వక కలిశారు. ఈ సమావేశంలో వైసిపి యువనేత ప్రణయ రెడ్డి వెంటే కూడేరు మండల వైస్ ఎంపీపీ దేవాంజనేయులు మరియు జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రిని కలిశారు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంపిక

తాడిపత్రి, నవంబర్ 6 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని శ్రీ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ అండ్ అకాడమీ చెందిన విద్యార్థిని విద్యార్థులైన, గురు సాయి, అవనిక, అర్షియా, నవ్య, చాందిని, ఐషా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ కావడం, గర్వాహనం, విద్యార్థులు సెలెక్ట్ కావడం విశేషణమని, కోచ్ డైరెక్టర్, కరస్పాండెంట్, శ్రీ లక్ష్మీనరసింహ, హెచ్ఎం అర్చన, నసీమా, తస్లీమ్, ముబీనా, బాలప్ప మొదలగు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

నారా లోకేష్ గారి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, నవంబర్ 6 (అనంత ప్రభ)

అనంతపురం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కళ్యాణదుర్గం పట్టణం నందు భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలను, అలాగే కనకదాసు విగ్రహావిష్కరణ, సర్కిల్ కు నామకరణం చేసేందుకు విచ్చేస్తున్న విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి పర్యటన ఏర్పాట్లను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు , జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ , కర్నూల్ డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్ టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. నారా లోకేష్ గారి సమావేశం ఏర్పాట్లు, కనకదాస సర్కిల్, వాల్మీకి సర్కిల్ లలో ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పరిశీలించారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

మంత్రాలయం, నవంబర్ 6 (అనంత ప్రభ)

రైతు విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు కేపీ ఎల్లప్ప

చిన్న తుంబలం గ్రామంలో కె వి కె బనవాసి శాస్త్రవేత్తలు పొలాన్ని పరిశీలించడం జరిగింది. వరి పొలాల్లో గోధుమ రంగు మొక్క తో లుచు పురుగు ఉధృతి గమనించింది నివారణ చర్యలు వివరించడం జరిగింది. ఇందులో కె వి కే బనావాసి కోఆర్డినేటర్ రవీంద్ర ఎమ్మార్వో సుచరిత ఏ ఈ ఓ నజీరిన్ వి ఏ ఏ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు శుభాకాంక్షలు తెలిపిన దగ్గిపాటి.

అనంతపురం, నవంబర్ 6 (అనంత ప్రభ)

అనంతపురం కూటమి యమ్. యల్. ఏ. దగ్గుపాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారిని కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. అత్యున్నత పదవులను సమర్థవంతంగా నిర్వహించి ఆ పదవులకే గౌరవం తెచ్చిన మీ నిష్పాక్షికత, నిస్వార్థం స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.